# పత్రికా ప్రకటన

**తేది:11.08.2023**

ద్రావిడ విశ్వవిద్యాలయం తమిళ విభాగం ఆచార్య టి.విష్ణుకుమరన్ ఆధ్వర్యంలో తమిళ వ్యాకరణంపై ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీలంక దేశానికి చెందిన "ఇలక్కణం" పత్రిక ఎడిటర్ యువరాజ్ విచ్చేసి ప్రసంగిస్తూ... వ్యాకరణం చదివడం కష్టతరమైంది కాదని ఆయన అన్నారు. విద్యార్థులకు చాలా శ్రద్ధగా వ్యాకరణాన్ని బోధిస్తే చక్కగా నేర్చుకుంటారని అనేక ఉదాహరణలతో సహా వివరించారు.

వర్శిటీలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాలను విద్యార్థినీ విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని వర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి సూచించారు. ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని వర్శిటీలో ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.

అనంతరం ప్రత్యేక వక్తగా విచ్చేసిన యువరాజ్‌ను వర్శిటీ తరపున శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

**- డా.ఎమ్.ఎస్.దుర్గాప్రవీణ్, పిఆర్ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**

